క్లుప్తంగా

రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు సరికాదు

తుంగతుర్తి : హైదరాబాద్‌లో అమరుల స్థూపం వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి రూ.30కోట్లు ఇచ్చి పీసీసీ పదవి కొనుక్కున్నాడని అర్థం లేని ఆరోపణలు చేశారని అన్నారు. రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కిశోర్‌కుమార్‌కు లేదన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు భిక్షపతి, నరేష్, సురేందర్ ఉన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

అర్వపల్లి : మన ఊరు–మన బడి కార్యక్రమంతో రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులు సమకూరాయని సర్పంచ్ రమావత్ పీరమ్మ, ప్రధానోపాధ్యాయుడు చిప్పలపెల్లి ధర్మయ్య అన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మండలంలో మొట్టమొదటగా ఇక్కడి పాఠశాలలో మన ఊరు– మన బడి కార్యక్రమం ద్వారా అన్ని సమస్యలు తీరాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయినిలు నీరజ, విజయలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి : తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 26న జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మంచతండా, సంగెం, గుడితండా, రామన్నగూడెంతండా, గొట్టిపర్తి గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు శారద మాన్‌సింగ్, కాంతమ్మ రాములు, ఎంపీటీసీలు కేతిరెడ్డి లతారెడ్డి, ఆంగోతు నరేష్, యాదగిరి, సృజన్, మల్యాల రాములు, ధర్మ, హరిబాబు, రవి, దీప్లా, మల్లయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో 26న జరిగే ప్రగతి నివేదన సభను బీఆర్‌ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. సుమారు రూ.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ఐటీ శాఖామంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు.

నాగారం : తిరుమలగిరిలో ఈ నెల 26న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు గుంటకండ్ల ముకుందారెడ్డి, చిల్లర చంద్రమౌళి కోరారు. గురువారం పేరబోయినగూడెం, వర్ధమానుకోట గ్రామాల్లో వేర్వేరుగా నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ తీగుళ్ల స్వరూప ప్రశాంత్, ఉపసర్పంచ్ కదారి సత్తయ్య, ఈరేటి అంజయ్య, బోయిని లింగమల్లు, ఈదుల కిరణ్, బండగొర్ల ఎల్లయ్య, వేముల రాంమూర్తి పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

సూర్యాపేట : సూర్యాపేటకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్‌లు డ్యామేజీ అయినందున పట్టణంలో మూడు రోజుల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం



సూర్యాపేటలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక



నివాళులర్పిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్



సూర్యాపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు



సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో..



అర్వపల్లి : కుంచమర్తిలో..



పెన్‌పహాడ్: మండల పరిషత్ కార్యాలయంలో..



తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో..



ఆత్మకూర్(ఎస్): మండల పరిషత్ కార్యాలయంలో..



తుంగతుర్తిలో..



నూతనకల్‌లో..

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు వృథా కాలేదని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, ఎంపీటీసీలు బాలాజీ, లక్ష్మమ్మ, అలివేలు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, ఎంఈఓ శైలజ, ఏఓ జానివియా, పశువైద్యాధికారి గోపి పాల్గొన్నారు.

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అమరులు చేసిన త్యాగం మరువలేనిదని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ తీర్మానాన్ని ఆమోదించి అమరుల ఆత్మశాంతికి మౌనం పాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని సూర్యాపేట 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గురువారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 45వ వార్డు విద్యానగర్‌లో బైక్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు నూకల వెంకటరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో గురువారం అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీరాజశేఖర్, వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఎంపీటీసీలు ప్రవీణ్, సరిత, జమ్మిలాల్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ

మద్దిరాల: అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణను సాధించుకున్నామని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.

తొలి, మలిదశ ఉద్యమకారుడికి సన్మానం

అర్వపల్లి : తెలంగాణ రాష్ట్రసాధన తొలి, మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డు వ్యవసాయ అధికారి మన్నె కోటయ్యను గురువారం కుంచమర్తిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు మాట్లాడారు. 1969లో తెలంగాణ సాధన తొలిదశ ఉద్యమంలో కోటయ్య పోరాడి జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ.రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల : అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల స్మారక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ ఎల్.లక్ష్మి, ఎంపీఓ టి.గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : అమరవీరుల త్యాగ ఫలితంగానే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి, పీఆర్ ఏఈఈ రాము, ఎంపీఓ ఉపేందర్‌రావు, ఏఓ శశిధర్‌రెడ్డి, ఏపీఎం మల్లేషం, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు సీహెచ్ నర్సింహారాజు పాల్గొన్నారు.

అమరుల త్యాగం మరువలేనిది

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అమరుల సంస్మరణ తీర్మానాన్ని ఆమోదించారు. అమరుల నివాళులర్పించారు. అనంతారంలో అమరవీరుల చిత్రపటాలకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పీఆర్‌ఏఈ గోపి, ఎంపీఓ నరేష్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీలు జూలకంటి వెంకట్‌రెడ్డి, మామిడి రేవతి, వాంకుడోతు జ్యోతి, మేకపోతుల సైదమ్మ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఇరిగేషన్ డీఈ నగేష్, ఏఈ రామారావు, ఎంపీఓ సంజీవ, ఏఓ దివ్య, ఎంపీటీసీలు గంపల నాగేంద్ర, మల్లయ్య, ముత్తయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అమర వీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌ల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, ఎంపీడీఓ జి.శోభారాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, ఎంపీఓ ధార శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, ఎంపీడీఓ ఇందిర పాల్గొన్నారు.



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



మద్దిరాల ఎంపీడీఓ కార్యాలయంలో ..



నాగారంలో మాట్లాడుతున్న ఎంపీపీ మణి



పెన్‌పహాడ్ : అనంతారంలో నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యుడు నర్సింహారెడ్డి



చివ్వెంల : అమరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, పాల్గొన్న అధికారులు



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మౌనం పాటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని



మద్దిరాలలో శ్రీకాంతచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌ఏ.రజాక్

పాల సొసైటీ కమిటీ ఎన్నిక

నాగారం : మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో మదర్‌డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీ చైర్మన్‌గా కన్నెబోయిన మహేష్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా జి.గణేష్, బూర్గుల సైదులు, గండమల్ల ఏసోబు, కొమ్ము సునీతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ గంట సోమిరెడ్డి, పాల ఉత్పత్తిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూర్(ఎస్): వానాకాలంలో రైతుబంధు కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దివ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల నుంచి రైతుబంధు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 18లోపు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు అర్హులని తెలిపారు.

బీజేపీలో చేరిక

దురాజ్‌పల్లి : బీజేపీ సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్స మహాలక్ష్మి మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో కన్వీనర్ బత్తిని నవీన్ గౌడ్ గురువారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, నల్లగొండ పార్లమెంట్ కో–కన్వీనర్ మన్మథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అబిద్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బూర లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నాగారం : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఫణిగిరిలో ఓటరు సవరణ సర్వేను పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో నూతన ఓటరు నమోదు, ఓటరు ఫొటో, పేరు, తండ్రిపేరు, పుట్టినతేదీ వివరాలను పరిశీలించి పొందుపర్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ షాహిన్‌బేగం, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న మాతృమూర్తి మామిడి సైదమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టెపు నారాయణరెడ్డి, పాదిల నాగార్జున, మామిడి అంజయ్య, మామిడి వెంకన్న, దంతాల వెంకన్న, గజ్జెల ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నూతనకల్ : గ్రామాల్లోని కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించడం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో లేబర్ డిపార్ట్‌మెంట్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిపార్ట్‌మెంట్ జిల్లా కో ఆర్డినేటర్ రమావత్ శ్రావణ్, నజీర్‌ఖాన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం: మండల కేంద్రానికి చెందిన నూక వీరయ్య ఇంటి పైకప్పు నిర్మాణానికి జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ గురువారం రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, యాకస్వామి, మల్లేపాక సోమయ్య, కడియం సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సాయిని లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్సపొందాడు. గురువారం అతడు స్వగ్రామానికి రావడంతో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్‌ల సంఘం ఆధ్వర్యంలో బాధితుడిని పరామర్శించి రూ.12వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, వల్లాల ఖాజా, సైదుల కిరణ్, పి.సందీప్, శిగ, నసీర్‌గౌడ్, ఎస్.సమ్మయ్య, మహేష్, రాము, వినయ్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై బీజేపీ నాయకుల ప్రచారం



నాగారంలో కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం చేస్తున్న కడియం రామచంద్రయ్య



తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం పట్టణంలోని 42వ వార్డులో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు గుండెపురి శివ, మంతపురం వెంకటేశ్వర్లు, రాచూరి హరీష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వల్దస్ పాల్గొన్నారు.

నాగారం : బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, మహిళా మోర్చా నాయకురాలు కదారి సుజాత, అనంతుల సోమేష్, రమేష్, కిరణ్, మహేష్, భార్గవ్, అనిల్, సతీష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, మహేందర్, ఉప్పుల లింగయ్య, రఫీక్, సైదులు, కనకయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కోరారు. గురువారం మండల కేంద్రంలో చేపట్టిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మారగాని ముత్తయ్య, మొగుళ్ల ఉప్పలయ్య, యాస శ్రీనివాస్‌రెడ్డి, మురళీ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వర్షం

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని గ్రామాల్లో గురువారం సాయంత్రం మోస్తరు వర్షం పడింది. వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి ఆత్మకూరు గ్రామంలో ఒక్క రోజు కూడా వర్షం కురువకపోవడంతో రైతులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. గురువారం కురిసిన వర్షపు చినుకులు రైతులకు ఆశలు కలిగించాయి.

అర్వపల్లి : అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా రెండు రోజుల నుంచి వర్షాలు వస్తున్నాయి. వర్షాలు పడటంతో వ్యవసాయ పనులు మొదలయ్యాయి. మండే ఎండల నుంచి ఇబ్బంది పడుతున్న ప్రజలు ఉపశమనం పొందారు.

కేసీఆర్‌ది నియంత పాలన



సూర్యాపేట : నిరసన తెలుపుతున్న నాయకులు

భానుపురి : రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. పీసీసీ పిలుపు మేరకు దశాబ్ది దగా పేరుతో గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదురుగా సర్వీస్ రోడ్డుపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ కొప్పుల వేణారెడ్డి, నాయకులు చింతమళ్ల రమేష్, ధారవత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

సూర్యాపేట : దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసనను అడ్డుకోవడం ప్రభుత్వానికి తగదని సూర్యాపేట పీఏసీఎస్ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం దశాబ్ది దగా నిరసనకు వెళ్లకుండా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిని హౌజ్ అరెస్టు చేయగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు వాణిజ్య భవన్ సెంటర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలుముల గోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి సైదిరెడ్డి, ధరావత్ రవి, నామ ప్రవీణ్, స్వామి నాయుడు, ఫరూక్, వల్దాస్ దేవేందర్, ఆనంద్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని కాంగ్రెస్‌పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ పార్టీ ప్రచారం చేసుకోవడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎల్‌డీఎమ్మార్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాల లక్ష్మి, టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, తిరుమల ప్రగడ కిషన్‌రావు, దొంగరి గోవర్ధన్, సుధాకర్‌రెడ్డి, సత్యం, వెంకటయ్య, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, చిత్రంలో ఆర్డీఆర్

క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం



సూర్యాపేట : మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి



పెన్‌పహాడ్ : గుడిబండ తండాలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట: క్రీడలతో యువతలో ఆత్మ విశ్వాసం, జీవన నైపుణ్యాలు పెంపొందుతాయని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. రేపటి నుంచి 18 రోజుల పాటు నిర్వహించే క్రీడలకు సంబంధించి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులతో మంత్రి సమావేశమై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. స్వతహాగా క్రీడా ప్రేమికుడినైన తాను సొంత నిధులతోనే క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయిలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

పెన్‌పహాడ్ : ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని మాచారం ఆవాసం గుడిబండ తండాలో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ నాగునాయక్, ప్రముఖ న్యాయవాది గ్రంథి వెంకటేశ్వర్లు, బొల్లక బొబ్బయ్య, ఉప సర్పంచ్ నాగయ్య, మామిడి అంజయ్య, భూక్య చిత్తరంజన్, నరేందర్, రాము, తూముల ఇంద్రసేనారావు, ఎస్‌కే. రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పేదల వెంటే ఉంటాం

తిరుమలగిరి : ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పేదల వెంటే ఉంటామని సీపీఎం నాయకులు అన్నారు. వెలిశాలలో పేదల కోసం కేటాయించిన స్థలాలను పేదలకే పంచాలని సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆ స్థలాల్లో ఎర్ర జెండాలు పాతారు. పేదల గుడిసెలను తొలగించి అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. వెలిశాలలో సర్వే నంబర్ 146లోని నాలుగు ఎకరాల భూమిని పేదలకు పంచుతామని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్, మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో శిలాఫలకం ఆవిష్కరించి ఏడున్నర సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఇప్పటివరకు భూములు పంచకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కదారి లింగయ్య, కార్యదర్శి దూపటి రాములు, సోమయ్య, హన్మంతు, శంకరయ్య, పాలబిందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.